# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్



గురువారం 10
అక్టోబర్ 2024 , పేజీలు 08


## పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,**
**09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 సీజన్ పత్తి కొనుగోలు కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లతో సిద్ధం ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ షాబొద్దీన్ లతో కలిసి కాటన్ కార్పొరేషన్,



వ్యవసాయ, మార్కెటింగ్, అగ్నిమాపక, రవాణా, పోలీస్, విద్యుత్, ఆబ్కారీ- మద్యనిషేధ, తూనికలు-కొలతలు, రెవెన్యూ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాల్కు 7 వేల 521 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, దళారులను నమ్మి మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి లబ్ది పొందాలని తెలిపారు. అగ్నిమాపక, విద్యుత్, తూనికలు కొలతల శాఖల అధికారులు జిన్నింగ్ మిల్లులను సందర్శించి సౌకర్యాలు, ఏర్పాట్లపై నివేదిక అందించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లు యజమానులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మిల్లులలో పత్తి నిలువ పేరుకుపోకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, పత్తి మిల్లులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. పత్తి విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, ఇతర మౌళిక వసతులు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిన 7 రోజులలోగా ఆన్లైన్ ద్వారా సంబంధిత రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, బ్యాంక్ అనుసంధానం, పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ, తప్ప వంటి అంశాలలో పాటించవలసిన నియమాలు, కౌలు రైతుల ఒప్పంద పత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా టోకన్ వ్యవస్థ ఏర్పాటు చేసి వరుస సంఖ్యలు రైతులకు అందించాలని, ఆ ప్రకారముగా కేటాయించిన రైస్ మిల్లులకు సకాలంలో వచ్చేలా వివరించాలని తెలిపారు. నవంబర్ 2వ వారం నుండి పత్తి మార్కెట్కు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన పూర్తి స్థాయి చర్యలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి**
**09 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

2024-25 సీజన్ 40 కొనుగోలు కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు తో కలిసి కాటన్ కార్పొరేషన్, వ్యవసాయ, మార్కెటింగ్, విద్యుత్, అగ్నిమాపక, రవాణా, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలు పత్తి కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 30 వేల ఎకరాలలో రైతులు పత్తి సాగు చేశారని, 23 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో 17 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాల్ కు 7 వేల 521 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

మిగితా... 6లో

## అల్లినగర్ లో 54 వేల పక్రమ టేకు కలప పట్టివేత



**జన్నారం, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం రేంజ్ లోని అల్లి నగర్ లో మంగళవారం అక్రమంగా నిలువ ఉంచిన 54 వేల విలువ గల అక్రమ టేకు కలపను అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆత్రం నగేష్ అనే వ్యక్తి ఇతరులకు అనుమానం రాకుండా విలువైన టేకు కలపతో తయారుచేసిన మంచాలను ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉంచినట్లు సమాచారం అందడంతో తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఇంటిని సోదా చేయగా కలప బయటపడిందని ఆ కలపను జన్నారం రేంజ్ కు తరలించినట్లు జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆత్రం నగేష్ పై కోర్టు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అల్లి నగర్ కేంద్రంగా గత కొన్ని రోజులుగా కలప ఇతర ప్రాంతాలకు తరలిస్తూ స్మగ్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అల్లినగర్ పై సమగ్రంగా విచారణ జరిపితే అసలు విషయాలు బయటపడే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఎవరైనా దొంగ చాటుగా కలప స్మగ్లింగుకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సుష్మారావు తెలిపారు. కలపను పట్టుకున్న వారిలో జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి అల్లినగర్ సెక్షన్ ఆఫీసర్ లు కిరణ్ మై జ్యోతి, శివకుమార్ బీట్ ఆఫీసర్లు మధుకర్, లాలు బాయ్, పరమేశ్వర్, తన్వీర్ పాషాలు ఉన్నట్లు సుష్మారావు తెలిపారు.



## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కై పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించిన సర్వే ఆన్ లైన్ లో తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలి
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాదు,09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**
ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కై పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించిన సర్వే ఆన్ లైన్ లో తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.బుదవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తన ఛాంబర్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ఫార్మట్‌లో పూరించిన ప్రకారం తప్పులు లేకుండా ఆన్ లైన్ డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు .పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన ఏజెన్సీ లలో అదిలాబాద్ రూరల్ లోహారా, గుడిహత్నూర్ మండలం లో గోండు హర్కా పూర్, ఇచ్చోడ మండలంలోని ఆడేగాం బి, మునిసిపాలిటీ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ల జారీ కై పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన ఇంటింటి సర్వే లో సర్వే వివరాలు, ఫోటో గ్రఫీ , ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ, ఫ్యామిలీ ఫోటో అప్ లోడ్,తదితర వాటి పై సమీక్షించి, ఆన్ లైన్ డేటా ఎంట్రీ తప్పులు లేకుండా గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ. మున్సిపల్ కమిషనర్, ఈడిఎం. డిఎల్‌పిఓ. తదితరులు ఉన్నారు.



# గ్రామీణ రోడ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత

**ముధోల్: అక్టోబర్ 09. సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తామని ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి వాస్తాపూర్ గ్రామం వరకు సి. ఆర్.ఎఫ్. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.30 కోట్లతో రహదారి నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 14 గ్రామాలకు సౌకర్యార్థం కేంద్రం ప్రభుత్వం ద్వారా నిధులు తేవడం జరిగిందన్నారు. నియోజకవర్గ లో దశల వారిగా కేంద్రం నిధులతో రోడ్లను అభివృద్ధి పరుస్తామన్నారు. ఎంపీ నగేష్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సడక్ యోజన, సి. ఆర్. ఎఫ్. నిధులతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లాలో రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అత్యదిక నిధులు మంజూరు చేయటానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ



హయాంలోనే జాతీయ రహదారులు, అంత రాష్ట్రీయ, రోడ్లు, గ్రామాల రోడ్లు ఎక్కువ నిర్మించడం జరిగింది అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ్ రెడ్డి,ముధోల్ మండల బిజెపి అధ్యక్షుడు కోరిపోతన్న, నాయకులు రాజేష్ బాబు, సర్పాగౌడ్,సాంప్లీ రమెష్, సతీష్ రెడ్డి,తాటివార్ రమెష్, ధర్మపురి సుదర్శన్, శ్రీనివాస్, భూమెష్, సప్పటోల్ల పోతన్న, తదితరులు పాల్గొన్నారు.

## అడవిలోకి వెళ్ళే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**కాసిపేట, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

బతుకమ్మ పండుగ సందర్భంగా తంగేడు పూలు, వివిధ రకాల పూలు కొరకు సమీప అడవిలో వెళ్ళే వారు తగు జాగ్రత్తలు తీసుకొని వెళ్ళాలని అటవీ శాఖ సిబ్బంది తెలిపారు.అడవి పందులు, చిరుత పులులు,ఎలుగుబంటి వంటి అడవి జంతువుల సంచారం ఉంటుంది కావున మరీ అడవిలో లోపలికి వెళ్లకుండా ఉండాలని వారు సూచించారు. అనంతరం ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిఖర్ కైలాష్ టెక్డిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**బోథ్, అక్టోబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

బోథ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిఖర్ కైలాష్ టెక్డిలోని శివాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎమ్మెల్యేగా పూర్తిగా సహకరిస్తానని శ్రీ శిఖర్ కైలాష్ టెక్డి కొరకు రూ. 12 కోట్లతో రోడ్డు పనులు చేపట్టబోతున్నామని ఫారెస్ట్ పర్మిషన్ కొరకు సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. వీలైనంత త్వరలోనే శిఖర్ కైలాష్ టెక్డిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. వీరి బోథ్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

## గుడిలో పురోహితుడు బడిపంతులుగా

**ఆదిలాబాద్ టౌన్ , అక్టోబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని బ్రాహ్మణవాడలో నివాసం ఉంటున్న దేశ్ముఖ దిలీప్ జ్యోతి దంపతులకు ఒకే ఒక కుమారుడైన ఘన్ షామ్ దేశ్ముఖ శర్మ. డీఎడ్ పూర్తి చేసుకున్న గన్షామ్ పంతులు. గత 15 సంవత్సరాల నుంచి ఆదిలాబాద్ పట్టణంలోని పురోహితులుగా జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ కాలనీలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో 8 సంవత్సరాలుగా నియమ నిష్టలతో క్రమశిక్షణ గల పురోహితుడుగా అర్చకుడిగా పంచముఖి హనుమంతునికి సేవకుడిగా భక్తులకు సంజయ్ నగర్ కాలనీవాసులకు జవాబుదారీగా ఉంటూ అందరినీ సనాతన ధర్మం వైపు నడిపిస్తూ అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చినటువంటి ఘనశం శర్మ నియమ నిబద్ధలతో పంతులుగా బాధ్యతలు నిర్వహించారు. ఇ టు వలి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో 195 వ ర్యాంకు సాధించి ప్రతిభా కనబరిచి సెకండరీ గ్రేడ్ ఉద్యోగాన్ని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ నగర్ కాలనీవాసులు స్నేహితులు బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు గన్ షాంశర్మ ను అభినందించారు ఈ సందర్భంగా ఘన్శం దేశ్ముఖ శర్మ మాట్లాడుతూ. పంచముఖి హనుమాన్ ఆశీస్సులతో అమ్మానాన్న కుటుంబ సభ్యుల సహకారం మేనమామ నవీన్ దుబే ప్రోత్సాహంతో ఈ శిక్షణ తీసుకోనీ ఉద్యోగము రావడానికి సహకరించినటువంటి తోటి స్నేహితులకు మిత్రులకు పెద్దలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో

## పాల్గొన్న జనరల్ మేనేజర్ దంపతులు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కె 7, ఆర్కె 5 గనులలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ దంపతులు బి రాధాకుమారి సంజీవరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులందరి పైన,సంస్థ పైన,అమ్మవారి దయ ఉండాలని కోరారు. అలాగే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సంస్థ అభివృద్ధిలో పాల్పంచుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతకు ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి కృషి చేయాలని, సంస్థ గత సంవత్సరం సాధించిన లాభాలలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని, 2024-2025 ఆర్థిక సంవత్సరంలో కూడా మంచి ఉత్పత్తి



సాధించి, సంస్థ పురోగతిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ, ఏఐటియుసి అధ్యక్షుడు సీతారామయ్య, శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు శ్రీనివాస్, ఏవీ రెడ్డి, ఆర్కె 5 గని ఏజెంట్ శ్రీధర్ దంపతులు, ఆర్ కే 6 గని మేనేజర్ తిరుపతి, ఆర్కె 5 గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, డీజీఎం సిహెచ్ పి చంద్రలింగం, ఏఐటీయూసీ. బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు,ఆలయ కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**కాసిపేట, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**




కాసిపేట మండలంలోని దేవాపూర్ అయ్యప్ప ఆలయంలో దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు గొంది లక్ష్మీ ప్రసన్న వెంకటరమణ దంపతుల సౌజన్యంతో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు, అయ్యప్ప భక్తులు దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ లయన్స్ సభ్యులు వెంకటేష్, బొల్లు రమణారెడ్డి, క్లబ్ సెక్రటరీ మడవి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జాన్సన్ నాయక్

**ఇంద్రవెల్లి, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దనోర (బి) గ్రామంలో దుర్గా మాత అమ్మవారిని బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ దర్శించుకున్నారు. ఈ మేరకు ఉత్సవ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో

## అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న 26 క్వింటాల్లో పిడిఎస్ బియ్యం పట్టివేత

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**

రామగుండము కమిషనరేట్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న, టాస్క్ ఫోర్స్ సిబ్బంది అనుమానాస్పదంగా వెళుతున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేసి, అక్రమంగా మహారాష్ట్ర కి తరలిస్తున్న 26 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను , వాటిని సరఫరా చేసే టిఎస్19 టిఏ 1993 నంబర్ గల టాటా ట్రాలి ను స్వాధీన పరుచుకొని కోటపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ధరణి సంతోష్ (30) నిందితున్ని అదుపులోకి తీసుకోవడం జరిగింది .వాటి విలువ సుమారు రూపాయలు 1,01,480/- పట్టుబడిన వాహనాన్ని నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించడం జరిగింది.



## తలమడుగు చరిత్రలో
# వేలాది సంఖ్యలో భక్తులు రావడం విశేషం

**- ఆభరణాలతో మకర తోరణంతో అలంకరణ సాంస్కృత నృత్యాలు పాదయాత్ర తో కొత్తూరు దుర్గమ్మ దర్శనం రోజంతా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది**

**తలమడుగు అక్టోబర్ 9 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు నూతన ఆభరణాలు మరియు మకర తోరణం అలంకరణ కార్యక్రమంతో తలమడుగు మండల కేంద్రం వెంకటేశ్వరుడి నామస్మరణతో మారుమోగింది గ్రామస్తులు వారి పుట్టింటి బిడ్డలు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో తలో చేయి వేసి వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోగా గ్రామమంతా ఓ పండగ వాతావరణం సంతరించుకుంది.. గత రెండు సంవత్సరాలుగా ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఏడవ రోజు అడవిదొంగ ఈ ఏడాది ఈ ఏడవ రోజు తలమడుగు గ్రామంలో ఉన్న దుర్గమ్మ దగ్గర నుంచి వేలాది సంఖ్యలో భక్తులు



పాదయాత్రన పక్క గ్రామమైన కొత్తూరు దుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేళ్లి మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఏడాది అదే రోజున పుట్టింటి బిడ్డల పండుగ పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ వారు వెంకటేశ్వర స్వామికి అమ్మవార్లకు గ్రామస్తుల సహకారంతో నూతన ఆభరణాలను మకర తోరణం లను అలంకరించే విగ్రహాలకు ప్రతిష్టించే రోజుగా ప్రకటించి గత నెల రోజుల నుంచి తలమడుగు గ్రామ పుట్టింటి బిడ్డలందరికీ ఈ సమాచారాన్ని ఆలయ కమిటీ వారు చేరవేయడం జరిగింది. బుధవారం రోజు వేలాది సంఖ్యలో ఈ కార్యక్రమానికి భక్తులు విచ్చేయడం జరిగింది. ఉదయం 9 గంటలకు ఆభరణాలతో గ్రామ పురవీధులలో భక్తులు నృత్యాలు చేస్తూ వైభవంగా అబరణాల మకరతోనం ను ఊరేగింపు చేయడం జరిగింది 11 గంటలకు ఆలయం వద్ద అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది 12 గంటలకి ఆభరణాలతో అలంకరించిన స్వామి వారి దర్శనం కల్పించడం జరిగింది. అనంతరం ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గమ్మ అన్నదాన కార్యక్రమాన్ని అక్కడే నిర్వహించడం విశేషం. అమ్మలక్కలంతా సాంస్కృతిక నృత్యాలు చేస్తూ ఈ వేడుకలను తలమడుగు చరిత్రలో గుర్తుంది పోయే విధంగా పురస్కరించుకున్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తలమడుగు దుర్గమ్మ ను దర్శించుకుని పాదయాత్ర కొత్తూరు గ్రామంలో వెలసిన దుర్గమ్మను





దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. గ్రామ యువకులు సైతం భక్తి మార్గంలో నడుస్తుంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం కొత్త శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ, ట్రాక్టర్ అసోసియేషన్ వారు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.



## మారుమూల గ్రామాల్లో గ్రామసభలు

**పెంచికల్పేట్,అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మారుమూల గ్రామాలైన మొరలిగూడ, కమ్మర్గావ్ గ్రామ పంచాయితీలలో మండల ప్రత్యేక అధికారి ,ఈ




ఈ ఇరిగేషన్ ప్రభాకర్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. 25న అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) దీపక్ తివారీ,సబ్ కలెక్టర్(కాగజనగర్) శ్రద్ధా శుక్ల వారి సంధర్శన సందర్భంగా గ్రామస్థులతో సమావేశం జరిగింది.ఆ సందర్భంగా మరల గ్రామస్థుల సమస్యల గురించి అధికారులను పంపించి సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చిన మేరకు ఈ రోజు మండల స్థాయి అధికారులతో ఆ గ్రామాలకు వెళ్లి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగిందని మోరలిగూడ గ్రామంలో మొరలిగుడ నుండి పెంచికల్పేట్ మండల కేంద్రం వరకు, బెజ్జూర్ మండల కేంద్రం వరకు రోడ్డు ఏర్పాటు చెయ్యాలని, సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు గురించి, గిరివికాసం పథకం ద్వారా బోర్వెల్స్ ఏర్పాటు గురించి, పోడు భూములకు లోన్స్ కావాలని, మిని హెల్త్ సెంటర్ కావాలని, అంతర్గత రోడ్లు, కల్వర్టులు కావాలని , రుణమాఫీ కావాలని, ప్రాణహిత బ్యాక్ వాటర్ ద్వారా జరిగిన పంట నష్టానికి పరిహారం కావాలని కోరడం జరిగింది అని అన్నారు .ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు కోసం కలెక్టర్ గఆదేశాల మేరకు మొరలిగూడా నుండి పెంచికపేట్ వరకు, గుండ్లపల్లి నుండి ఎటిగూడ వరకు మరమ్మత్తులు కోసం ప్రతిపాదనలు సమర్పించాం అని తెలపడం ఎంపీడీఓ ఆల్బర్ట్ తెలిపారు.కమ్మార్గావ్ గ్రామంలో రోడ్డు సౌకర్యం కావాలని, టవర్ ఏర్పాటు చెయ్యాలని, పెన్షన్స్ కావాలని,మంచి నీటి బోరుబావులు కావాలని, పోడు భూముల పట్టా కావాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావాలని,చెరువుల మరమ్మత్తు కావాలని, రేషన్ షాపు బిల్డింగ్, అంగన్వాడి బిల్డింగ్ మరమ్మత్తులు కావాలని, గిరివికాసం బోర్స్ కావాలని కోరడం జరిగింది అన్నారు .ఆంగన్వాడి మరమ్మత్తులు కోసం ప్రతిపాదనలు పంపాం అని తెలపడం జరిగింది. మంచి నీటి భావి పని ప్రారంభించారు .ఈ సమావేశంలో ఎంపిడిఓ ఆల్బర్ట్, తహసీల్దార్ వేంకటేశ్వర రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అనిల్ కుమార్, మిషన్ భగీరథ డి ఈ పృథ్వీ, ఇరిగేషన్ డీ ఈ భద్రయ్య, కాగజ్ నగర్,ఏ పి ఓ సతీష్ ,ఏ పి ఎం వెటర్నరీ డాక్టర్, రాకేష్ ఈ సి , పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తిర్యాణిలో
# ఘనంగా దుర్గ నవరాత్రులు

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజున అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు తమ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి దేవి అవతారం రోజుల మండలంలోని మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో
# నిర్వహించిన బతుకమ్మ సంబరాలలు

**బోథ్,అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలకేంద్రంలోని సాయినగర్లో సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు గౌరమ్మ పూజ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ బోథ్ దన్నూర్ సెక్టర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలని అక్క చెల్లెలు అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లలిత, మంజుల, శారద, అదే విధంగా అంగన్వాడి టీచర్ , శాంత, చౌహాన్ అనిత ఈశ్వరి సుశీల , అదేవిధంగా హెల్పర్స్ లో తదితరులు పాల్గొన్నారు.



## విందులకు బదులు
# బహుమతులు ఇవ్వాలి

**శ్రీరాంపూర్, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి యాజమాన్యం ఇటీవలే ప్రతిపాదించిన అన్ని గనుల డిపార్ట్మెంట్లలో, కార్మికులందరికీ విందులు ఏర్పాటు చేయాలనే యోచనను మానుకొని, కార్మికులకు ఏదైనా బహుమతిగా ఇవ్వాలని, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య ,ముష్కి సమ్మయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దసరా సందర్భంగా అన్ని గనులలో కార్మికులు సొంతంగా భోజనాలను ఏర్పాటు చేసుకున్నారని, పండగ సందర్భంగా కార్మికులంతా తమ కుటుంబ సభ్యులతో గడపాలని చూస్తారని, భోజనాలను యాజమాన్యం ఏర్పాటు చేస్తే గనుల పైకి ఎవరు వస్తారని వారు ప్రశ్నించారు.అంతేకాకుండా భోజనాలు ఏర్పాటు చేయడం వల్ల నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆ భోజనాలకు అయ్యే ఖర్చు కార్మికులకు పండుగ సందర్భంగా బహుమతులు పంచి పెడితే బాగుంటుందని డిమాండ్ చేశారు.

### రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న 34 వేల కోట్లను

# సింగరేణి సంస్థకు చెల్లించాలి

### - కొత్త భూగర్భ గనులు ప్రారంభించాలి - హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి

**బెల్లంపల్లి, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం బకాయి గా ఉన్న రూ,,34 వేల కోట్లను సింగరేణి సంస్థ కుచెల్లించాలని హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటి వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గు గని వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ కు ఆయన ముఖ్యతిదిగా హాజరై మాట్లాడారు. రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థకు చెందిన వందల, వేల కోట్ల రూపాయలు నాటి ప్రభుత్వం కరోనా, మెడికల్ ఫండ్ ,వరదలు, సి ఎస్ ఆర్ నిధుల పేరిట దారపోస్తుందన్నారు. సింగరేణి సంస్థ



ద్వారా వస్తున్న వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని కొత్త భూగర్భంలో ప్రారంభించేందుకు వెచ్చించకుండా ప్రభుత్వం దుబారా చేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ పదేళ్ల కాలంలో ఈ ప్రాంతంలో ఒక్క నూతన గనిని కూడా ప్రారంభించలేదని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో పాల్గొన్న హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ ప్రాంత యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. గని ప్రమాదంలో నష్టపోయిన కార్మికుల కుటుంబానికి రూ కోటి నష్టపరిహారాన్ని అందించి ఆ కుటుంబానికి అన్ని విధాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల చెమట, రక్తం నుండి రూ 2200 కోట్లు సంస్థ భవిష్యత్తు మనుగడ కోసం తీసినప్పుడు, అదే సింగరేణి బాగు కోసం ప్రభుత్వం బకాయి పడ్డ వేల కోట్ల రూపాయలను ఎందుకు చెల్లించడం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ నాయకులు వెల్ది సుదర్శన్,శేఖర్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, గౌస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో

# సద్దుల బతుకమ్మ సంబరాలు

**చింతలమానెపల్లి, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా బారెగుడ గ్రామంలో ఎస్ఆర్ఎస్ యూత్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ అధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ సంబరాలలో మహిళలలు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆడబిడ్డలు బతుకమ్మలను అందంగా పేర్చుకొని వచ్చిన ఆడబిడ్డలకు యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ యూత్ సభ్యులతో కలిసి ఆడబిడ్డలకు కానుకలుగా చీరలను బహుమతులుగా ప్రధానం చేశారు. విద్యార్థులకు నోట్ బుక్కులు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోర్లే పోచయ్య, టాకిరే గణపతి, బోర్లే సుధాకర్, గుర్లె జమ్నాజి పర్ధన్ దేవదాస్, యూత్ సభ్యులు, మహిళలు, యువతి యువకులు, యూత్ ఉపాధ్యక్షుడు బొర్లే పురుషోత్తం, కార్యదర్శి మొర్లే రవి, యూత్ సభ్యులు బాన్లె విజయ్, సొనబోయిన పోశం, యటకారి శంకర్, గ్రామస్తులు, యువతి యువకులు తది తరులు పాల్గొన్నారు.



### ప్రజా పరిషత్ కార్యాలయంలో

# సమీక్షా సమావేశం

**చింతలమానేపల్లి, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక అధికారి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని సూచించారు. శ్రీనిధి పథకం లో మహిళలు ఆర్థికంగా లాబపడే వ్యాపారం చేసే విధంగా చూడాలని ఏపీయం కు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎం.పి.డి.ఓ కోటా ప్రసాద్, వైద్యాధికారి రాజ్ కుమార్, ఏఇ ఉదయ వీర్ , ఏపిఓ గోవర్ధన్ సింగ్, ఏపియం తిరుపతి, అంగన్వాడీ సూపర్వైజర్ శంకరమ్మ, ఏఇఓలు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చింతలమానేపల్లి, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామం లో బుధవారం మండల సభ్యత్వ నమోదును ఇంచార్జి కొండ్రా మనోహర్ గౌడ్, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఎలములే మల్లయ్య ల అద్వర్యం లో భాజపా సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం చారి, మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య,



మాజీ ఎంపీటీసీ చౌదరి కల్పన రంగన్న, రౌతు లచ్చన్న, డోకే రామన్న, భీమన్నా తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వము గుర్తించాలి - ఉద్యమకారుల పాదయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీశైలం, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండ్రా రాజేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాదయాత్రకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పడి పదేళ్లు దాటిన ఉద్యమకారులకు గుర్తింపు లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైన కుటుంబాలకు తగిన గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యమకారులందరం పాదయాత్రలను ప్రారంభించనునట్లు తెలిపారు. దీనికిగాను తెలంగాణ ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా మమేకమై ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులయినా 1250 మంది అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను వెంటనే గుర్తింపు కార్డు ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్,ఫ్రీ బస్సు, పెన్షన్ వెంటనే కల్పించాలని పలు డిమాండ్లు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శు, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోయిన్, నాయకులు రవీందర్ లక్ష్మణ్ వసంతరావు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట - 2 గని పై శాంతి హెూమం

**కాసిపేట, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని కాసిపేట – 2 గనిలోని మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో దేవి నవరాత్రుల ఉత్సవల సందర్భంగా మంగళవారం శాంతి హెూమం కార్యక్రమం



నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మందమర్రి జిఎం దేవేందర్, ఏఐటియూసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ఎస్ ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, గ్రూప్ ఎజెంట్ రామదాసు,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్, గని మేనేజర్ లక్ష్మీ నారాయణ, ఏఐటియూసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి ధా మల్లేష్, ఫిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**కాసిపేట, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఇటీవల



మరణించిన శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన గొంది వెంకటరమణ. శ్రీనివాస్ కార్పెంటర్ గా పని చేస్తుండేవాడని, అతని కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5000 లు ఆర్థిక సహాయం అందచేశారు. దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి సహకారాన్ని అందించాలని కోరారు.

## ట్యాంక్ బస్తీ లో కార్డెన్ సర్చ్

**కాసిపేట, అక్టోబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ట్యాంక్ బస్తీ లో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ స్థానిక ప్రజలకు సైబర్ క్రైమ్,గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కొత్త చట్టాల పై అవగాహన, మూడ నమ్మకాల గురించి అవగాహన కల్పించారు .భూ కబ్జాలకు పాల్పడిన, భూమి సంబధిత గొడవలలో పాల్గొన్న, అమాయకులను మోసం చేసిన వారిపై న్యాయమైన కఠిన చర్యలు తీసుకోవడమే గాక రౌడీ షీట్ కూడా తెరువబడుతుందని సూచించారు. బెల్ట్ షాపు లో సోదాలు నిర్వహించగా రూ.7606 ల విలువగల మధ్యంను సీజ్ చేసి కేసు నమోదు చేశారు ధ్రువ పత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని 36 ద్వి చక్ర వాహనాలు, 2 ఆటోలు గుర్తించి అక్కడికక్కడే సరిచేపించారు. కార్యక్రమంలో కాసిపేట, మందమర్రి, దేవాపూర్, రామకృష్ణాపూర్ ఎస్ ఐ లు, సిబ్బంది, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ ఫోర్స్ పాల్గొన్నారు.



# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం మాదే

**హాజీపూర్ , అక్టోబర్ 9 , సూర్య మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హాజీపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని నరేంద్ర మోడీకి అండగా నిలబడాలని దేశంలో అభివృద్ధి పరిపాలన జరగాలంటే నరేంద్ర మోడీకి మద్దతుగా ఉండాలన్నారు.హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికలలో బిజెపి పై ఎంత దుష్ప్రచారం చేసిన మోడీపై ఆరోపణలు చేసిన ఫలితాలలో భారతీయ జనతా పార్టీ విజయ దంకా మోగించిందని అన్నారు.కాశ్మీర్ నుంచి మొదలుకొని కన్యాకుమారి వరకు దేశంలోని ప్రజలంతా బిజెపి వెంట మరియు మోడీ వెంట ఉన్నారని, బిజెపియే ఈ దేశానికి శ్రీరామరక్ష అని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా బిజెపి పార్టీయె విజయం సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం




స్వామి రెడ్డి, ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోటపలుకుల తిరుపతి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాయిలి మల్లేష్, కోటే ప్రశాంత్, మండల నాయకులు గాదర్ల సతీష్, ఆరె ప్రమోద్, చిందం శ్రీనివాస్, కుందారపు ప్రవీణ్, కుందారపు నగేష్ , తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలపై
# అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి అక్టోబర్ 9 సూర్య మేజర్ న్యూస్**



రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశానుసారం మంచిర్యాల డిసిపి,భాస్కర్ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,సూచన మేరకు బెల్లంపల్లి, 13వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసిన టూ టౌన్ ఎస్ఐ మహేందర్ .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏసిపి రవికుమార్, సీఐ అబ్జాలొద్దీన్, ఓ బి సి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, 12వ వార్డు కాంగ్రెస్ నాయకుడు, గెల్లి రమేష్, పాల్గొన్నారు.ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వెయ్యి మందితో సమానమని, ప్రతి ఒక్కరూ, షాప్ యజమానులు, తమ షాపు లోపల అలాగే రోడ్డుకు కనబడేటట్టుగా ప్రతి ఒక్కరు తమ విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు. సీసీ కెమెరాలు నేరాలు జరగకుండా ముందు జాగ్రత్తగా తమ ఆస్తులను కాపాడుకొనుటకు ఎలాంటి సంఘటనలైనా వెంటనే నేరస్తులను పట్టుకొనుటకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. కౌన్సిలర్ బండి ప్రభాకర్, 12వ వార్డు కాంగ్రెస్ నాయకుడు, సీసీ కెమెరాల కోసం వ్యాపారస్తులకు, ఇద్దరు కలిసి 40 వేల రూపాయలు తమ వంతు సహాయంగా అందిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు కాంగ్రెస్ నాయకులు షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు నిరుపేద గృహిణి నేడు పంతులమ్మ

**రెబ్బెన,09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన నంది కళావతి బొందయ్య కుమార్తె నంది మంజుల ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.నిరుపేద కుటుంబమైనా మంజుల చిన్నప్పటి నుండి చదువుపై ఆసక్తితో పేదరికాన్ని సైతం అనుచుకొని సంకల్ప దీక్షతో నేడు డీఎస్సీ ఫలితాలలో ఎస్జిటీ 62వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత సాధించింది. తన భర్త పిడుగు వెంకటేష్ సహకారంతోనే ఈ విజయాన్ని సాదించగలిగానని ఆడపిల్లకి భర్త మీద ఉన్న గౌరవాన్ని చాటుకుంది. మంజుల విజయానికి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు కూడ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యోగ సంఘాలకు ఆహ్వానం అందజేత

**ఉట్నూర్,09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియామకమైన ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమానికి టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాన్ని ఆహ్వానించిందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ రాథోడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నూతన ఉపాధ్యాయ నియామకంలో తమను భాగస్వామ్యం చేయడం హర్షణీయమన్నారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి తమకు రావలసిన డిఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు.

## వాలేగాం గ్రామ బిజెపి నాయకునికి ఘనంగా సన్మానం

**భైంసా రూరల్,అక్టోబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వాలేగాం గ్రామానికి చెందిన గంగాప్రసాద్ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా తన రెఫెరల్ లింక్ ద్వారా 513 మందిని భాజపా సభ్యులుగా మార్చిన సందర్భంగా వారి సేవలకు మెచ్చి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్,ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాప్రసాద్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్రియాశీలంగా వ్యవహరించడం పట్ల అభినందనలు తెలియజేశారు.



## జై విజయ దుర్గ భవాని మండపంలో
# అక్షరాభ్యాసం,మహా అన్న ప్రసాదం
### -పుస్తకాలు, పెన్నులు చిన్నారులకు పంపిణీ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 09, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 13వ వార్డు రామాలయం జై విజయ దుర్గ భవాని మండపంలో బుధవారం ఏడవ రోజు జ్ఞాన సరస్వతి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మహాదేవ శర్మ



మంత్ర ఉచ్ఛరణతో మండపంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి దొంతమల్ల లావణ్య శ్యామ్ దంపతులు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అలాగే పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఆ దంపతులు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కాలనీలోని మహిళలు, యువతులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. మహిళలందరూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ చేతపట్టి డీజే బతుకమ్మ పాటలతో కాలనీలో మహిళలందరూ నృత్యాలతో సందడి వాతావరణం లో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లేళ్ల అశోక్, దొంతమల్ల రమేష్, శ్యామ్ కుమార్,వనపర్తి ప్రవీణ్, పొన్న సాయికుమార్, కోలా లక్ష్మి, వేల్పుల పోచమ్మ, దొంతమల్ల ఉషారాణి, వనపర్తి ప్రశాంతి, ఈరవేణి స్వరూప, పిల్లి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ లో
# బిజెపి నాయకుల సంబరాలు

**ఉట్నూర్,09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

హర్యానా రాష్ట్రంలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించి వరుసగా మూడవసారి అధికారంలోకి రావడంతో బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా నాయకులూ టపాకులు కాలుస్తూ స్వీట్లు తినిపించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ.. హర్యానా రాష్ట్రంలో బీజేపీ పార్టీ వరుసగా మూడవసారి అధికారంలోకి వచ్చి చరిత్రను సృష్టించిన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై నమ్మకంతో అక్కడ ప్రజలు పార్టీని ఆదరించారన్నారు . అలాగే ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో తెలంగాణలో వస్తామన్నారు. నాయకులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మొదటి పేజీ తరువాయి...

అగ్నిమాపక, విద్యుత్, తూనికలు కొలతల శాఖల అధికారులు జిన్నింగ్ మిల్లులను సందర్శించి సౌకర్యాలు, ఏర్పాట్లపై నివేదిక అందించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లు యజమానులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మిల్లులలో పత్తి నిలువ పేరుకుపోకుండా చూడాలని, రహదారులకు ఆనుకొని మిల్లులు ఉన్నందున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, పత్తి మిల్లులో పనిచేసే కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. పత్తి విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిన 3 రోజులలోగా ఆన్ లైన్ ద్వారా సంబంధిత రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు పత్తి తేమ, నిబంధనలపై విస్తృత ప్రచారం చేయాలని, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పాటించవలసిన నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నవంబర్ మొదటి వారంలో పత్తి మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన పూర్తి స్థాయి చర్యలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి అహ్మద్, పత్తి కొనుగోలు కేంద్రాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, జిన్నింగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు దసరా విందుకు బదులుగా

# బహుమతులను ఇవ్వండి

### - సిఐటియు నాయకులు

**మందమర్రి టౌన్, అక్టోబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి నిధులతో సింగరేణి కార్మికులకు యాజమాన్యం ఇవ్వాలనుకుంటున్న విందులను వ్యతిరేకిస్తున్నామని, విందుకు బదులుగా యాజమాన్యం ప్రతి కార్మికుడికి బహుమతులు ఇవ్వాలని





సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం సారధ్యంలో సింగరేణి వ్యాప్తంగా స్థానిక నాయకులు ద్వారా కార్మికులకు విందులను ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని సిఐటియుగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఇది పూర్తిగా రాజకీయ జోక్యంతో కూడుకున్నదని, దీనిపై రాజకీయ జోక్యం వద్దంటున్న గుర్తింపు సంఘం స్పందించాలని డిమాండ్ చేశారు. గతంలో ఉత్పత్తి సాధన కొరకు యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులు డిసెంబర్ నుండి మార్చి వరకు కొనసాగించేదని, రాను రాను అట్టి అనవాయితీ గత ప్రభుత్వాలు కనుమరుగు చేశాయని, ఇప్పటికైనా పూర్తిస్థాయి ఉత్పత్తి సాధించిన కార్మికులకు యాజమాన్యం బహుమతులను, మిఠాయి పొట్లాలను ఇవ్వాలని సింగరేణి సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వం తరపున జోక్యం చేసుకోవాలని చూస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలను చెల్లించి అప్పుడు సింగరేణి కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని, ఆ విందులో స్థానిక శాసనసభ్యులు మంత్రులు ముఖ్యమంత్రి కూడా సహపంక్తి భోజనాలకు రావచ్చని అప్పుడు కార్మిక వర్గం మనస్పూర్తిగా వారిని ఆహ్వానిస్తుందన్నారు. ఇప్పటికే లాభాలు బోనస్ చెల్లించడానికి సింగరేణి యాజమాన్యంపై భారం పడిందని ఇప్పటికైనా యాజమాన్యం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి బకాయిలు వసూలు చేయాలని, అప్పుడే సింగరేణికి ఆర్థిక మనుగడ ఉంటుందని లేనట్లయితే, ఇలాంటి విందుల వంటి తప్పుడు నిర్ణయాలతో తెలంగాణకు వెన్నెముకగా నిలిచి, కొంగు బంగారమైన సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, యాజమాన్యం గ్రహించాలని అన్నారు.

### డీఎస్సీ ఉద్యోగాలలో సత్తాచాటిన

# మాటేగాం గ్రామ అన్నదమ్ములు

**భైంసా రూరల్,అక్టోబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులలో భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన అన్నదమ్ములు ప్రకాష్, గంగాధర్ సత్తా చాటారు. ప్రకాష్ స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా,గంగాధర్ ఎస్ జి టి ఉపాధ్యాయునిగా నిర్మల్ జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి



చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అన్నదమ్ములను మాటేగాం గ్రామస్తులు అభినందించారు.

### వానల్ పాడ్ దుర్గామాతను

# దర్శించుకున్న ఆదిలాబాద్ ఎంపీ

**భైంసా రూరల్,అక్టోబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వానల్ పాడ్ గ్రామంలో చింతచెట్టులో స్వయంభూగా వెలిసిన దుర్గమాతను బుధవారం ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్,ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ పండుగలను కాపాడుకుందాం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రకృతిలో లభించే పూలను పేర్చి దేవుడిగా కొలిచే తెలంగాణ పండుగ "బతుకమ్మ"ను సంతోషంగా జరుపుకొని, సంస్కృతి,



సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకకు సతీమణితో కలిసి హాజరై పూజలు చేసి వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలలో 'బతుకమ్మ'కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రకృతిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గౌరవించి, పూజించే విధానం ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ శాస్త్రీయ పండుగలను వేడుకగా జరుపుకొని భావితరాలకు అందించాలని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న వారిలో కలెక్టరేట్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వారికి ప్రథమ బహుమతి, ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ వారికి ద్వితీయ బహుమతి, జిల్లా సంక్షేమశాఖ వారికి తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, భూ సేకరణ ప్రత్యేక అధికారి డి.చంద్రకళ, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన రాజస్వ మండల అధికారి

# కార్యాలయం ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజలకు మరింత సౌకర్యవంతంగా అన్ని ఏర్పాట్లతో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తహశిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల, 09అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**
దసరా పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో పౌర



సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి హమాలీలకు బోనస్ చెక్కులు, స్వీట్ బాక్సు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దసరా పండుగను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని, ఈ క్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ పరిధిలోని మంచిర్యాల, లక్సెట్టిపేట, చెన్నూర్, కోటపల్లి, బెల్లంపల్లి, తాండూర్లలో గల గిడ్డంగులలో పని చేస్తున్న 44 మంది హమాలీలకు 6 వేల 500 రూపాయల చెక్కు, స్వీట్ బాక్స్ చొప్పున అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-1 అధికారి మహిపాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



**ఇచ్చోడ అక్టోబర్ 9 సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలోని ఇచ్చోడా మరియు సిరి చల్మా ఆనుకుని ఉన్న రహదారి పై త్రుటిలో తప్పిన ప్రమాదం. ఇరువైపుల రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనాలు ఎదురెదురు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. బుధవారం మధ్యాహ్నం 3గంటలకు ఇచ్చోడ నుండి బైక్ సిరిచేల్మ నుంచి మరో బైక్ ఎదురుగా వేగంగా రావడంతో ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టాయి. ప్రమాదవశాత్తు స్వల్ప గాయాలతో క్షతగాత్రులు బయటపడినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం క్షతగాత్రులను ఇచ్చోడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ

**భైంసా టౌన్,అక్టోబర్ 09,సూర్య మేజర్ న్యూస్**
దొంగలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుధవారం భైంసా పట్టణ సీఐ గోపీనాథ్ అన్నారు. పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో దొంగలు వారి చేతివాటం చూపించే అవకాశముందన్నారు. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకొని వారికి మాయమాటలు చెప్పి విలువైన ఆభరణాలు ఎత్తుకెళ్తున్నారన్నారు. పట్టణంలో బైక్ పై తిరుగుతున్న అనుమానితుల సీసీ పుటేజ్ ఫోటోలను విడుదల చేశారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



**ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సర్వే**

## ప్రక్రియ వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**
ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.



బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. -2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు అందిన దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ కొరకు 7 వేల 698 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు. సర్వే ప్రక్రియను త్వరగా పూర్తిచేసి తదుపరి కార్యచరణకు రికార్డు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవి నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో అమ్మవారిని వివిధ అలంకరణలో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. పట్టణంలోని బజార్ వాడి లో వెలసిన సంఘ సేవ దుర్గ దేవి మండపం వద్ద అర్చకులు రాజు శర్మ ఆధ్వర్యంలో మహిళలచే కుంకుమార్చన లు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా మహిళలచే అష్టోత్తరాలు, కుంకుమార్చన, అభిషేకాలు చేపట్టారు. పలు మండపాల వద్ద నిర్వాహకులు నిర్వహించిన మహా అన్నదాన వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం

**- ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్**

**బెల్లంపల్లి, టౌన్, అక్టోబర్ 9 సూర్య మేజర్ న్యూస్**
బెల్లంపల్లి నియోజకవర్గంలో కొంతమంది కాంగ్రెస్ నాయకుల రియల్ ఎస్టేట్ బాగోతం స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ విమర్శించారు. ఆకనపల్లి గ్రామ శివారులోని అసైన్డ్ భూములను రియల్ ఎస్టేట్ ప్లాట్లు, అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**
పండగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ ఎటు భవన సముదాయం ఆవరణలో జిల్లా శిశు, మహిళ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణులతో కలిసి హాజరై గౌరమ్మ, శారదా దేవి ప్రతిమలకు పూజలు నిర్వహించి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ వేడుక ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిందని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని, భావితరాలకు అందించాలని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులపై అధికారుల ప్రజా వేదిక

**ముధోల్: అక్టోబర్ 9 సూర్య మేజర్ న్యూస్**
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం డిఆర్డీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. 2023-24కు గాను మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 358 పనులకు గాను రూ.3 కోట్ల 9 లక్షల పైగా ఉపాధి హామీ పనులు చేసినట్లు తెలిపారు. ఆ పనులను సెప్టెంబర్28 నుంచి ఈ నెల 7వరకు అధికారుల బృందం సామాజిక తనిఖీ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీలో హరితహారంలో భాగంగా పెంచిన మొక్కల్లో చనిపోయినట్లు గుర్తించారని వెల్లడించారు. ఆ మొక్కల స్థానంలో కొత్త మొక్కలను తిరిగి పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. పనికిరాకుండా వచ్చినట్లు చూయించి డబ్బులు లేపినట్లు ప్రజావేదికలో వెల్లడైంది అలాగే కూలీలు పనికొచ్చిన డబ్బులు రాలేదని ప్రజా వేదికలో డిఆర్పీ లు తెలిపారు. అంతేకాకుండా పనుల పట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం ,సంబదిత రికార్డులను సక్రమంగా నిర్వ హించకపోవడం తదితర అంశాలు వెల్లడించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో చేపట్టిన పనులలో నిర్లక్ష్యం వలన గ్రామపంచాయతీ కార్యదర్శులకు 14 740 రూపాయలు,రికవరీ చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే టిఏలకు రూ 4830,ఎపిఏ లకు 6962 లు రికవరికి ఆదేశించగా మొత్తం మండలంలో 30691 లను రికవరికి ఆదేశించించిన్నట్లు చెప్పారు .అలాగే 2000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పి భాగవంత్ రావ్,ఎపిఒ శిరీషారెడ్డి, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

